ధరణి పనులు వేగంగా పూర్తి చేయాలి

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

కొణిజర్ల, జూన్ 23: పెండింగ్‌లో ఉన్న ధరణి పైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూధన్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. ధరణీ రిజిస్ట్రేషన్ స్లాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధరణి పైళ్ల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ రాంబాబుకు సూచించారు.

మిత్రుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

పెనుబల్లి, జూన్ 23: వీఎం బంజర ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు.. మృతిచెందిన తమ సహాధ్యాయి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని లంకపల్లికి చెందిన కుంబగిరి దాసు(51) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పదోతరగతిలో ఆయన సహాధ్యాయులు ఆదివారం దాసు కుటుంబానికి రూ.56వేలు అందించారు. టి.సత్యనారాయణ, నాళ్ళ నాగేశ్వరరావు, చలమాల విఠల్‌రావు, డేవిడ్, మరీదు, వాసు, పరిమి రాఘవకుమార్,మిద్దె స్వామి, యలమంచిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మాట్లాడుతున్న నూతన అధ్యక్షుడు ఈశ్వరప్రగడ రంగనాథ్

ఖమ్మం వ్యవసాయం/రఘునాథపాలెం, జూన్ 23: నగరంలోని అసోసియేషన్ కార్యలయంలో ఆదివారం నూతన పెట్రోల్ బంక్స్ జిల్లా కార్యవర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2024-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఈశ్వరప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి మంజూల, కోశాధికారిగా శ్రీనివాస రవికుమార్, ఉపాధ్యక్షుడిగా కొరిన జనార్దన్‌రావు, నన్నే ఉదయ్‌ప్రతాప్, జాయింట్ సెక్రెటరీగా వెగ్గళం శ్రీనివాస్, మద్ది పెట్టనయ్య, దమ్ములపాటి నగేష్, ఈసీ సభ్యులుగా అద్దంకి విప్లవ్‌కుమార్, బానోత్ రామ్మూర్తి, ఎం దిలీప్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరితో పాటు సలహాదారులుగా నాగబత్తిని రవి, గొల్లా జనార్దన్‌రావు, కట్టా కృష్ణారావును ఎన్నుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెద బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్య మాలీ**, W/o: **బోజ్య**, **వయస్సు** : 52సం॥లు, **వృత్తి**: గృహిణి, **నివాసం:** ఇ.నెం. 3-97, జాన్‌బాద్ తండ, పడమటి తండ గ్రామం, రఘునాథపాలెం మండలం ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అశ్వారెపుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, రఘునాథపాలెం మండల పరిధిలోని దారేడు రెవిన్యూ గ్రామ పరిధిలోని, పడమటితండ గ్రామపంచాయితీ పరిధిలోని పడమటితండ గ్రామరకంలం నందు గల అసెస్మెంట్ నెం. 266, H.No.3-42, విస్తీర్ణము : 224.55 చ॥గ॥ లేక తత్సమానం 187-75 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 2941/2023,** విస్తీర్ణముగల స్థలములో నిర్మాణము కాబడి ఉన్న RCC Roof House నిర్మాణ వైశాల్యం : 263-00 చ॥అ॥. G.I. Sheet House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 247-00 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా గల ఈ దాన స్థిరాస్తినకు సరిహద్దులు :**తూర్పు** : భూక్యా నాగేశ్వరరావు గారి ఇల్లు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణము** : భూక్య వీరు మరియు భూక్య కృష్ణ గార్ల ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

అడవి పంది మాంసం విక్రేతలపై కేసు

మధిర రూరల్, జూన్ 23: బోనకల్ మండలం చొప్పకట్ల పాలెం గ్రామ శివారులో ఆదివారం అడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్న వెంకన్న(నాగుల వంచ), మొగిలి అద్దయ్య(చిరునోములు)ను అటవీ అధికారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. మధిర ఎఫ్‌ఆర్‌వో విజయలక్ష్మి, డీఎఫ్‌ఆర్‌వో వెంకటలక్ష్మి, బోనకల్ ఎఫ్‌బీవోలు సూరిబాబు, విజయ్, సురేష్, రాజేందర్, ఉపేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **యల్లమందల నాగమణి** W/o **కృష్ణారావు**, **వయస్సు** :49సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం.3-23, తెలగవరం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించు కున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోనిని తెలగవరం గ్రామపంచాయితీ ఏరియాలోని, తెలగవరం రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణము : 248.89 చ॥గ॥ స్థలము లేదా 208.10 చ॥మీ॥ నివేశన స్థలము, **డాక్యుమెంట్‌నెం.: 805/2024,** మరియు దానిలో గల ఇంటి నెం. 3-23 (Assessment No.372) నెంబరు గల ఆర్‌సిసి బిల్డింగ్ వైశాల్యం : 462 చ॥అ॥ మరియు రేకుల వైశాల్యం :45 చ॥అ॥ గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు**: గడిపర్తి నరేష్ గారి ఇల్లు, **పడమర**: యల్లమందల లక్ష్మయ్య గారి ఇల్లు, **ఉత్తరం**: నా స్వంత స్థలము, **దక్షిణము**: ఆర్ & బి రోడ్డు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మల్లాది రామరాజ్యం** W/o **నరసిమ్మ**, **వయస్సు** :40సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం.4-30, కొర్లగూడెం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండల కొర్లగూడెం గ్రామపంచాయితీ, కొర్లగూడెం రెవిన్యూ గ్రామంలోని విస్తీర్ణం : 282-02 చ॥గ॥ల సమానమగు 175-27 చ॥మీ॥ నివేశన స్థలము **డాక్యుమెంట్ నెం. : 1944/2023,** మరియు సదరు స్థలంలో 4-30 (Asst. No.257) ఇంటి నెంబరు గల గడ్డి ఇల్లు వైశాల్యం : 100-00 చ॥అ॥ మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా గల స్థిరాస్తినకు హద్దులు :**తూర్పు** : నాచే ఏర్పాటు చేసిన దారి, **పడమర**: చాట్ల నాగులు గారి ఇల్లు, **ఉత్తరం** : తేళ్ళూరి ఏసు గారి స్థలము, **దక్షిణము** : గ్రామపంచాయితీ రోడ్డు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల ప్రత్యేక దృష్టి

ఈ ఏడాదిలో 225 మైనర్, 4094 ర్యాష్ డ్రైవింగ్ కేసులు నమోదు

వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

మామిళ్లగూడెం, జూన్ 23: ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని గుర్తించారు. మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతి రోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 225 మైనర్, 4094 ర్యాష్, స్పీడ్ డ్రైవింగ్, 661 డ్రంకన్ డ్రైవ్, 881 రాంగ్ సైడ్ డ్రైవింగ్, 1087 నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసులు, 993 త్రిబుల్ రైడింగ్ కేసులు నమోదు చేశారు. ఇకనైనా తల్లిదండ్రులు మైనర్లకు వాహనం ఇవ్వకూడదని పోలీసులు సూచిస్తున్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్‌పై అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు అంటున్నారు. ఇకపై ధ్వని కాలుష్యాన్ని కల్గించే వాహనాన్ని సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపరింగ్ కలిగిన, నంబర్ తుడిపి వేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నారు. పట్టుబడిన వాహనాలపై ఆయా పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నారు.

కేసుల నమోదు, జరిమానలు ఇలా..

ఖమ్మం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో జనవరి 2024 నుంచి ఇప్పటి వరకు కాంటాక్ట్ కేసులు : 2641 నమోదు చేసి రూ.20,96,500 జరిమానా విధించారు. నాన్ కాంటాక్ట్, కెమెరా కేసులు 32122 నమోదు చేసి రూ.76,69,370 ఫైన్ వేశారు. రహదారుల్లో లేజర్ గన్ ద్వారా 4093 కేసులు నమోదు చేసి రూ.42,362,55 విధించారు. క్రేన్ ద్వారా వాహనాలు రికవరీ చేసి 1358 కేసులకు రూ. 4,38,200, సీసీ కెమెరాల ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా 3583 కేసులు పెట్టి, రూ. 4,38,200 ఫైన్ విధించారు. అతివేగంగా నడిపిన 4094 కేసులు పెట్టి రూ.40,94,000 జరిమానా వేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ 661, మైనర్ డ్రైవింగ్ కేసులు 225 రూ.1,12,500 ఫైన్ విధించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినందుకు 547 కేసులు పెట్టి రూ.5,47,000 విధించారు. సిగ్నల్ జంపింగ్ 287 కేసులు, రూ.2,87,000 ఫైన్ విధించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినందుకు 28,088 కేసులు పెట్టి రూ.41,96,700 ఫైన్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వాహనం నడిపి నందుకు నడిపినందుకు 881 కేసులు నమోదు చేసి రూ.2,00,200, త్రిబుల్ రైడింగ్ 993 కేసులు రూ.1,12,6800 జరిమానా విధించారు. విపరీతమైన శబ్దాలు చేస్తూ తిరిగే 80 బుల్లెట్ వాహనాల యొక్క సైలెన్సర్స్ తొలగించారు. వాహనంపై నెంబర్ ప్లేట్ సరిగాలేని 1087 వాహనాలపై రూ.2,17,400 ఫైన్ వేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

ఖమ్మం నగరంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు. ఇక నుంచి మైనర్లు వాహనం నడుపుతూ పట్టు బడితే, నెంబర్ ప్లేట్ సరిగా లేకుండా వాహనం నడిపితే కోర్ట్‌కు పంపిస్తాం. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి.

పాలేరును అగ్రగామిగా నిలుపుతా

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో వినతి పత్రం అందుకుంటున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, జూన్ 23: ''ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోయినా సరే.. వనరులను వెతుకుతాం. బాగా ఆలోచిస్తాం. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాం, వచ్చే నెల నుంచే రాష్ట్రంలోని రైతులకు రుణ మాఫీ చేపడతాం'' అని, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం, చేగొమ్మ, కూసుమంచి, గుర్వాయిగూడెం, మల్లాయిగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. తనను ఇప్పుడున్న స్థాయిలో నిలిపిన పాలేరును అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచుతానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.

కూసుమంచిలో హెల్త్ సెంటర్..

సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు మధ్యలో ఎక్కడా మంచి హెల్త్ సెంటర్ లేదనే విషయాన్ని తాను గుర్తించినట్లు మంత్రి చెప్పారు. కూసుమంచిలోని ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో వచ్చే రెండు నెలల్లో 'తీపి కబురు' చెబుతానని అన్నారు. ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరొ టెక్నికల్ కళాశాల కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కూసుమంచిలోని ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులను ఎక్కువమంది అడుగులుతున్నారని, వాటిని త్వరలోనే ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టిందని అన్నారు. ఈ సమ్మేళనాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్‌డీవో గణేశ్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాం, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, నాయకులు సుడిగాలి కిషన్‌రావు, జొన్నలగడ్డ రవికుమార్, వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, హఫీజుద్దీన్, రాంరెడ్డి, వీరభద్రం, ఉపేందర్, సీట్రాం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

గాయాలతో దారి తప్పి.. ఎమ్మెల్యే ఆఫీసుకు దుప్పి

దుప్పికి ప్రథమ చికిత్స చేస్తున్న వైద్యులు

సత్తుపల్లి టౌన్, జూన్ 23: పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్‌లోని దుప్పి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడింది. అది దారి తప్పి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు చేరుకుంది. అక్కడి సిబ్బంది గమనించి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయికి తెలిపారు. కొద్దసేపట తర్వాత పశు వైద్యులు వచ్చి దుప్పికి చికిత్స అందించారు. ఆ దుప్పిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

నిరుద్యోగ యువత సమస్యలపై సర్వే

పెనుబల్లి, జూన్ 23: నిరుద్యోగ యువత సమస్యలపై భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) నాయకులు ఆదివారం పెనుబల్లిలో సర్వే నిర్వహించారు. సత్తెనపల్లి నరేష్, భూక్యా ప్రసాద్, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి

సత్తుపల్లి, జూన్ 22: పట్టణంలోని జవహర్ నగర్‌కు చెందిన ఆముదాల ప్రకాశ్, శుక్రవారం బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతదేహాన్ని ఆదివారం సత్తుపల్లిలోని స్వగృహానికి కుటుంబీకులు తీసుకొచ్చారు. మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.

అన్నదాతలకు మద్దతు అరకొరే..

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరాటౌన్, జూన్ 23: ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు మద్దతు ధర అరకొరే పెంచి కేంద్రం మోసపూరిత విధానాలకు పాల్పడుతుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-25 ఖరీఫ్ సీజన్ కోసం కేంద్రం 14 పంటలకు పెంచిన కనీస మద్దతు ధర రైతులు కడగండ్లకు కంటితుడుపు చర్య అని అన్నారు. కనీస మద్దతు ధర నిర్ధారించే పద్ధతిలో ప్రొఫెసర్ అభిజిత్ సేన్ కమిటీ ఎత్తి చూపిన లోపాలను, అరవింద్ సుబ్రహ్మణియన్ కమిటీ సూచనలు పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, బొంతు సమత, కోట ప్రేమ్‌కుమార్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాశం నాగేందర్‌కు సన్మానం

నాగేందర్‌ను సన్మానిస్తున్న జనార్దన్‌రావు, బ్యాంకు ఉన్నతాధికారులు

ఖమ్మం వ్యవసాయం, జూన్ 23: తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జిల్లా వాసి పాశం నాగేందర్‌కు ఆదివారం నగరంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ చైర్మన్ కనకం జనార్దన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన డీసీసీబీ జీఎంలు పద్మావతి, వేణుగోపాల్‌రావు, డీజీఎం సర్వేశ్వరరావు ఇతర నాయకులతో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కనకం జనార్దన్‌రావు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాల పాటు నాగేందర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా పనిచేశాడన్నారు. రాష్ట్ర కార్యవర్గ అధక్షుడిగా, ఆలిండియా కోఆపరేటివ్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శిగా ప్రస్తుతం సేవలు అందిస్తారన్నారు. అనతి కాలంలోనే అనేక పదవులు నిర్వహించి, రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నాగేందర్ మాట్లాడుతూ.. బ్యాంకుల అభివృద్ధే ధ్యేయంగా పని చేయడంతో పాటు, ఉద్యోగుల సమస్యల పరిష్కారికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం రామకృష్ణ, ఉపేంద్రయ్య, బీ కృష్ణ, బీ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపిక

టేకులపల్లి, జూన్ 23 : మండలస్థాయిలో హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఎంఈవో టీ.ఠాగూర్ రాంసింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ పాఠశాలకు ప్రతి ఏడాది మండలం నుంచి విద్యార్థులను ఎంపిక చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అందులో భాగంగానే ఈ నెల 25 బాలురు, 26బాలికలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు పి.శేఖర్ 94915 43004, బి.మంజిలాల్ 9866707982 ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

'ప్రజావాణి'కి సకాలంలో హాజరుకావాలి

కొత్తగూడెం టౌన్, జూన్ 23: కలెక్టరేట్‌లో ఈ నెల 24వ తేదీ సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని అన్నిశాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

ఆదివాసీపై దాడిచేసిన వారిని శిక్షించాలి

జూలూరుపాడు, జూన్ 23 : నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో ఈశ్వరమ్మ అనే ఆదివాసీ మహిళపై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుమ్రంభీం ఫౌండేషన్ అధ్యక్షుడు బచ్చల లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రామచంద్రాపురం గ్రామంలో కుమ్రంభీం విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు సోడె శ్రీరామ్, తెల్లం మహేశ్, గడిగ లెనిన్, కోరం అశోక్, సాయి, రామరాజు, సురేశ్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు సిద్ధం కావాలి

భద్రాచలం, జూన్ 23: జులై 6,7 తేదీల్లో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు క్రీడాకారులు సిద్ధం కావాలని భద్రాద్రి కొత్తగూడెం పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సిటిస్టైల్ జిమ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని జిమ్‌ల కోచ్‌లు పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలను జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డికి ఈ నెల 26లోపు తెలపాలన్నారు. వివరాల కోసం 9966588688 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కూలీలకు దుస్తులు పంపిణీ

కూలీలకు దుస్తులు అందజేస్తున్న లంకా కొండయ్య

మధిర రూరల్, జూన్ 23: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో మహాత్మాగాంధి ఉచిత పాత బట్టల కేంద్రాన్ని మిషన్ భగీరథ కూలీలకు సామాజిక సేవకుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్నది. పట్టణంలో మిషన్ భగీరథ పనులు చేస్తున్న కూలీలకు ఈ దుస్తులను ఆదివారం కొండయ్య బృందం పంపిణీ చేసింది. లంకా సేవా ఫౌండేన్ వలంటీర్లు శ్యామ్, గోపి, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

తులిశమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు

కారేపల్లి, జూన్ 23: మండలంలో ఇటీవల చనిపోయిన వారి కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదివారం పరామర్శించారు. ముందుగా విశ్వనాథపల్లిలో వడ్డె తులిశమ్మ సంస్మరణ సభకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎస్సై రాజారాం, పగడాల మంజుల, బానోత్ హీరాలాల్, మేదరి వీరప్రతాప్, బానోత్ దేవ్లానాయక్, ఎండీ.యాకూబ్, తోటకూరి రాంబాబు, వడ్డె అనంతయ్య, మేదరి రాజా పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఒలిం